అధైర్యపడొద్దు.. అండగా ఉంటా..

- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- బీఆర్ఎస్ నేత సోదరుడి కుటుంబానికి పరామర్శ

పెద్దవంగర, మే 21: అధైర్యపడొద్దు.. అండగా ఉంటానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. బుధవారం బీఆర్ఎస్ నేత, మాజీ జడ్పీటీసీ శ్రీరాం సుధీర్ జ్యోతిర్మయి సోదరుడు శ్రీరాం ప్రవీణ్(44) ఇటీవల తొర్రూరులో ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్నాడు. ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకోగా కాలిన గాయాలతో హనుమకొండలోని దవాఖానలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. బాధిత కుటుంబాన్ని ఎర్రబెల్లి పరామర్శించారు. మృతుడి చిత్రపటానికి బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. దేవస్థాన మాజీ చైర్మన్ రామచంద్ర య్యశర్మ, కొడకండ్ల ఏఎంసీ చైర్మన్ పేరం రాము పాల్గొన్నారు.

ప్రవీణ్(ఫైల్)

పరామర్శిస్తున్న మాజీ మంత్రి దయాకర్‌రావు

జ్యువెల్లరీ షాపులో చోరీ

కేజీ వెండి, ఆరు గ్రాముల బంగారు ఆభరణాల అపహరణ

చోరీకి ఉపయోగించిన చెట్టు కొమ్మను పరిశీలిస్తున్న పోలీసులు

కురవి, మే 21: మండల కేంద్రంలోని వినాయక జ్యూవెల్లరీ షాపులో మంగళవారం అర్ధ రాత్రి చోరీ జరిగింది. గుర్తుతెలియని వ్యక్తులు చెట్టుకొమ్మను నిచ్చెనగా ఉపయోగించుకుని షాపు వెనుక ఉన్న వెంటిలేటర్‌ను ధ్వంసం చేసి లోపలికి చొరబడి కేజీ వెండి, ఆరు గ్రాముల బంగారు ఆభరణాలు అపహరించారు. బుధవారం ఉదయం యజమాని అడాన్య వీరన్న షాపు తెరిచి చూడగా చోరీ జరిగినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించాడు. ఈ మేరకు ఎస్సై గండ్రాతిసతీష్, పీఎస్సై కృష్ణా రెడ్డి, సిబ్బంది వెంటనే క్లూస్ టీం, ఫోరెన్సిక్ బృందాలు చేరుకున్నారు. షాపులో వేలిముద్రలు, చోరీ జరిగిన తీరు పరిశీలించారు. షాపు వెనుక చెట్టుకొమ్మ ద్వారా షాపులోకి వెళ్లిన విషయాన్ని పరిశీలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పీఎస్సై తెలిపారు. చోరీకి గురైన సొత్తు విలువ రూ.1.10లక్షలు ఉంటుందని పేర్కొన్నారు.

వేర్వేరు చోట్ల ఇద్దరి అదృశ్యం

తేజావత్ భద్రు

మహబూబాబాద్ రూరల్/ గూడూరు, మే 21 : ఇద్దరు వ్యక్తులు వేర్వేరుచోట్ల అదృశ్యమైనట్లు పోలీస్ స్టేషన్లలో బుధవారం కేసులు నమోదయ్యాయి. మహబూబాబాద్ మండల శివారులో మండలంలోని వేనూరు శివారు రామతండాకు చెందిన బానోత్ బాలు రెండు రోజుల క్రితం పని మీద వరంగల్‌కు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదని, కుటుంబ సభ్యులు, బంధువుల వద్ద వెతికినా తెలియరాలేదని, అతడి కుమారుడు వాసు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై దీపికారెడ్డి తెలిపారు. గూడూరు మండలం గుండెంగ గ్రామ పరిధి పంతుల్యతండాకు చెందిన తేజావత్ భద్రు అదృశ్యమైనట్లు ఎస్ఐ గిరిధర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం నుంచి కనిపించడంలేదని భార్య నీల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు 8712656969 నంబర్‌కు ఫోన్ చేయాలని కోరారు.

‘ఆపరేషన్ కగార్’ను నిలిపివేయాలి

కొత్తగూడ, మే 21: ఆపరేషన్ కగార్ పేరుతో హత్యా కాండను నిలిపివేయాలని న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ నాయకుడు సూర్యం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి సంబాలా కేశవరావుతో సహా 25కి పైగా మావోయిస్టులను హత్య చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. చత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని నారాయణపూర్ జిల్లా అబూజ్‌మడ్‌లో ప్రభుత్వ పోలీస్ బలగాలు జరిపిన కాల్పుల్లో వారు మృతిచెందారని తెలిపారు. శాంతిచర్చలకు మావోయిస్టు పార్టీ కేంద్ర ప్రభుత్వాన్ని పదే పదే కోరిందని తెలిపారు. ‘ఆపరేషన్ కగార్’ను తక్షణమే ఆపేయాలని డిమాండ్ చేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-336372

WANTED FEMALE TELECALLERS
★Urgent Requirement for Female Tele-Callers in Corporate DSA Office Salary+Incentives etc., Job Location: Hanamkonda. Cont: +91 8886426539.
NTW-7713

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-33705

HOUSE FOR SALE

★South East H.No. 35-1-43, 190 Sq.yds. Near Gopalpur Krishnaveni Talent School. Contact Cell: 9908865582.
NTW-337072

PLOT FOR SALE
★హైదరాబాద్ L.B.నగర్‌కు 30 కి.మీ. మహేశ్వరంలో ప్లాట్లు (శ్రీశైలం హైవే) యాదగిరిగుట్ట & నారాయణఖేడ్‌లో ప్లాట్లు కలవు. తక్కువ ధరలో... Cont: 9581478475.
NT-342959

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

ముంచిన వర్షం

- చెరువులా మారిన పలు కొనుగోలు కేంద్రాలు
- పూర్తిగా తడిసిన ధాన్యం, బస్తాలు
- వరదలో కొట్టుకుపోయిన వడ్లు
- కొనుగోళ్లలో తీవ్ర జాప్యంపై రైతుల ఆగ్రహం

తొర్రూరు/ నర్సింహులపేట / దంతాలపల్లి / పెద్దవంగర/ నెల్లికుదురు/ కేసముద్రం/ కొత్తగూడ/ మహబూబాబాద్ రూరల్/ కురవి, మే 21: అకాల వర్షాలు కొనుగోలు కేంద్రాల్లో రైతులను ఆగమాగం చేస్తున్నాయి. బుధవారం కురిసిన వర్షానికి పలుచోట్ల ధాన్యం వరద నీటిలో కొట్టుకుపోయింది. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయి కన్నీరు మున్నీరవుతున్నారు. తొర్రూరు మండలం అమ్మాపురం కొనుగోలు కేంద్రం పూర్తిగా ముంపునకు గురైంది. ధాన్యం రాశులు నీటిలో మునిగాయి. ఇక్కడ ఆరబోసిన ధాన్యం, కాంటాలు పెట్టిన సుమారు వెయ్యి బస్తాలు తడిసి ముద్దయ్యాయి. కొంత ధాన్యం వరద నీటిలో కొట్టుకుపోయింది. లోడింగ్‌కు సిద్ధంగా ఉంచిన బస్తాలు మిల్లర్లు తూకంలో తేడాలపై అభ్యంతరం చెప్పగా కేంద్రంలోనే ఉంచగా వరద నీటి తడిశాయి. కాగా, నర్సింహుల పేట మండలం పెద్దనాగారం కొనుగోలు కేంద్రంలో పోసిన వడ్లు సంచులు లేక, కాంటాలు కాక బుధవారం అకాల వర్షానికి తడిసి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సంచులు లేక చినిగిన పాత సంచులు ఇస్తున్నారని రైతులు వాపోతున్నారు. మరోవైపు అధికారులు మండలంలోని నాలుగు కొనుగోలు కేంద్రాలకు కేటాయించిన మిల్లుల టార్గెట్ పూర్తయ్యిందని, ధాన్యాన్ని ట్రాక్టర్ల ద్వారా కాకుండా లారీల ద్వారా మాత్రమే తరలించాలని ఆదేశించినట్లు నిర్వాహకులు చెబుతున్నారు. దీంతో ధాన్యం తడవకుండా టార్పాలిన్లు కప్పుకున్నారు. కాగా, దంతాలపల్లి, వేములపల్లి, పెద్దముప్పారం, రేపోణి గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం, బస్తాలు తడిశాయి. దంతాలపల్లిలో ధాన్యం ఆరబోసి నెల రోజులు గడుస్తున్నా కాంటాలు పెట్టకపోవడంతో రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. అధికారులు కాంటాలు ఆలస్యం చేయడం వల్లే అకాల వర్షాలకు తడిసి నష్టపోతున్నట్లు రైతులు తెలిపారు. పెద్దవంగర మండలంలో కురిసిన అకాల వర్షానికి బొమ్మకల్లు కొనుగోలు కేంద్రంలో ధాన్యం బస్తాలు, ఆరబోసిన ధాన్యం పూర్తిగా తడిశాయి. మిగతా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం బస్తాలు, ధాన్యం తడిసి ముద్దయ్యాయి. కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్ మహేందర్ పరిశీలించారు. నెల్లికుదురులో మధ్యాహ్నం ఒక్కసారిగా అకాల వర్షం కురవగా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రాశులను కాపాడుకునేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కేసముద్రం మండలంలోని కల్వల, మహమూద్‌పట్నం, కోరుకొండపల్లి క్రాస్‌రోడ్డులోని కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు కప్పిన ప్పటికీ వరద నీరు ప్రవహించి ధాన్యం, ధాన్యం బస్తాలు తడిశాయి. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను సకాలంలో ప్రారంభించలేదని, గన్నీ సంచులు అందుబాటులో ఉంచకపోవడంతో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రోజుల తరబడి ఉందని, అకాల వర్షం కురిసి తడిసిందని రైతులు ఆగ్రహించారు. తడిసిన, మొలకెత్తిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కొత్తగూడ మండలంలో పలు గ్రామాల్లో ఆరబోసిన ధాన్యం అకాల వర్షానికి కొట్టుకుపోయింది. మైలారం కొనుగోలు కేంద్రంలో ధాన్యం వాన నీటిలో కొట్టుకుపోయింది. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులను ఆదుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. మహబూబాబాద్ మండలంలోని కొనుగోలు కేంద్రాల్లో వడ్లపై రైతులు పరుగెత్తి వడ్లపై పట్టాలు కప్పుకున్నా ప్రయోజనం లేకపోయింది. పలుచోట్ల అకాల వర్షానికి వడ్లు తడిశాయి. సీరోలు మండలం తాళ్లసంకీస, కొత్తూరు(సీ) గ్రామాల్లో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రాసులపై టార్పాలిన్లు కప్పడంతో ధాన్యం పాక్షికంగా తడిసింది. సీరోలు తహసీల్దార్ పున్నం చందర్ వెళ్లి పరిశీలించారు. కురవి కొనుగోలు కేంద్రంలో కాంటా అయిన ధాన్యం బస్తాలు పాక్షికంగా తడిశాయి. టార్పాలిన్లు కప్పినప్పటికీ కింద నుంచి వరద ప్రవహించగా తడిశాయి. మిల్లులకు తరలించడం ఆలస్యం కావడం, కేంద్రంలో ఇంకా కాంటా పెట్టాల్సిన ధాన్యం అధికంగా ఉండగా రైతులు ఆగమాగమయ్యారు.

తొర్రూరు: చెరువును తలపిస్తున్న అమ్మాపురం కొనుగోలు కేంద్రం

కురవి: నీటి ప్రవాహంలో కొట్టుకుపోయిన ధాన్యం

కేసముద్రం: కల్వలలో నీటిలో ఉన్న ధాన్యం బస్తాలు

దంతాలపల్లి: నీటిని తొలగిస్తున్న రైతు

నర్సింహులపేట: పెద్దనాగారం కొనుగోలు కేంద్రంలో ధాన్యంపై నిలిచిన వర్షపు నీళ్లు తొలగిస్తున్న రైతు

మినీ ట్రాన్స్‌ఫార్మర్ అమర్చారు

‘నమస్తే తెలంగాణ’ ఎఫెక్ట్

మినీ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తున్న సిబ్బంది

నర్సింహులపేట, మే 21: మండలంలోని పెద్దనాగారం స్టేజీ గ్రామ పంచాయతీ పరిధిలోని తారాసింగ్ తండాలో మినీ ట్రాన్స్‌ఫార్మర్ అమర్చారు. ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయినా పట్టించుకోవడం లేదని, ‘రెండు రోజులుగా చీకట్లోనే ఉంటున్నం’ శీర్షికన తండావాసుల ఆవేదనపై ‘నమస్తే తెలంగాణ’లో బుధవారం ప్రచురితమైన కథనంపై విద్యుత్ అధికారులు స్పందించారు. కాలిన సింగిల్ ఫేస్ ట్రాన్స్‌ఫార్మర్‌ను తీసుకెళ్లి మరో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేశారు. కాలిన వైర్లను తొలగించి కొత్త వైర్లు అమర్చారు. తండాలో విద్యుత్ స్తంభాలకు లైట్లు ఏర్పాటు చేశారు.

గాలివానకు కూలిన చెట్టు

తొర్రూరు, మే 21: భారీ వర్షానికి ప్రధాన రహదారిపై చెట్టు విరిగి పడడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలిగిన ఘటన తొర్రూరు మండలంలో జరిగింది. తొర్రూరు పీఏసీఎస్ సమీపంలో బుధవారం కురిసిన భారీ వర్షానికి పెద్ద చెట్టు విరిగి తొర్రూరు–నర్సంపేట ప్రధాన రహదారిపై అడ్డంగా పడిపోగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. చెట్టు పెద్దగా ఉండగా స్థానికులు తొలగించేందుకు టైమ్ పట్టింది. ఈ సమయంలో వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచాయి.

నిబంధనలు పాటించాలి

మహబూబాబాద్ రూరల్, మే 21 : జిల్లాలోని విత్తన వ్యాపారులు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సూచించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో విత్తన వ్యాపారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లాలో రైతులకు నాణ్యమైన విత్తనాలను సరఫరా చేయాలని, నాసిరకం విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

సన్నబియ్యం ఇచ్చేం లాభం?

మెత్తబడిన అన్నం తినలేకపోతున్నం..

సామాజిక మాధ్యమాల్లో మహిళ వీడియో వైరల్

రేషన్ షాపులో సన్నబియ్యంతో వండిన అన్నాన్ని చూపుతున్న మహిళలు

పెద్దవంగర, మే 21: ‘రేషన్ షాపుల్లో తెల్లరేషన్ కార్డుదారులకు సన్నబియ్యం ఇచ్చేం లాభం? వంట చేస్తే మెత్తబడుతున్నది’ అని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రానికి చెందిన మహిళలు సన్నబియ్యం అన్నంపై చర్చించుకుంటున్న వీడియో బుధవారం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. పెద్దవంగరకు చెందిన మహిళలు ఇటీవల రేషన్ షాపులో సన్నబియ్యం తీసుకొని వంట చేస్తే అన్నం మెత్తగా రబ్బరులా ఉందని, తినడానికి ఇబ్బందిగా ఉందని.. రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి బియ్యం ఇచ్చి ఏం లాభమని ప్రశ్నించారు. ఈ వీడియోకు నెటిజన్లు పలు విధాలుగా కామెంట్స్ చేస్తున్నారు.

లైంగికదాడికి పాల్పడిన డాక్టర్‌ను కఠినంగా శిక్షించాలి

మహబూబాబాద్ రూరల్, మే 21: వైద్యురాలిపై లైంగిక దాడికి పాల్పడిన డాక్టర్‌ను కఠినంగా శిక్షించాలని సేవాలాల్ సేన రాష్ట్ర నాయకుడు వెంకన్న బుధవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. మహబూబాబాద్ పట్టణంలోని ఓ హాస్పిటల్ నడుపుతున్న వైద్యుడు జర్పుల స్వామి హైదరాబాద్‌లో ఓ హాస్పిటల్‌లో పని చేస్తున్న వైద్యురాలిని పెళ్లి చేసుకుంటానని నమ్మబలికి లైంగికదాడికి పాల్పడ్డాడని, ఆతర్వాత ముఖం చాటేశాడని తెలిపారు. తనకు న్యాయం చేయాలని బాధితురాలు హైదరాబాద్ బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారని పేర్కొన్నారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

గిరిజన యువకుడిని చితకబాదిన ఎస్సైపై చర్య తీసుకోవాలి

బాధితుడు ప్రశాంత్‌ను ఆస్పిటల్‌లో పరామర్శిస్తున్న డాక్టర్ వివేక్, గుగులోతు భీమానాయక్

మహబూబాబాద్ రూరల్, మే 21: గూడూరు మండలం గోవిందపురానికి చెందిన గిరిజన యువకుడు ఆంగోత్ ప్రశాంత్‌ను చితకబాదిన ఎస్సైపై చర్య తీసుకోవాలని డీఎస్ఎఫ్ఐ జాతీయ కన్వీనర్ వివేక్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఏరియా ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న అతడిని డీఎస్ఎఫ్ఐ, ఎల్ హెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో పరామర్శించారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 17న బెల్లం కేసు లో పట్టుబడిన ప్రశాంత్‌పై కేసు నమోదు చేసి, మరుసటి రోజు పోలీస్ స్టేషన్‌కు పిలిపించి ఎఫ్ఐఆర్ నమోదు చేసిన తర్వాత కూడా ఎస్సై అతడిని కర్రతో విపరీతంగా కొట్టాడని తెలిపారు. బాధితుడి వద్ద ఉన్న నగదు సైతం పోలీసులు తీసుకున్నారని, కర్రతో కొట్టడం వల్ల నడవలేని స్థితిలో ఉన్నాడని పేర్కొన్నారు. కేసు నమోదు చేసిన తర్వాత జైలుకు పంపించాలే గానీ కొట్టే అధికారం పోలీసులకు లేదన్నారు. ఈ ఘటనపై ఎస్పీ స్పందించి విచారణ చేసి బాధితుడికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. గుగులోత్ భీమానాయక్, శాంతికుమార్, సాయికుమార్, సూర్యప్రకాశ్, శ్రీకాంత్, శివ వర్మ, నవీన్, ప్రకాశ్, రాందాస్ పాల్గొన్నారు.

కారు బోల్తా.. ఐదుగురికి స్వల్ప గాయాలు

తొర్రూరు, మే 21: మద్యం మత్తులో కారు అతివేగంగా డ్రైవ్ చేయగా అదుపుతప్పి బోల్తా పడిన ఘటన మండలంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వెలికట్టెతండాకు చెందిన బానోత్ రామకృష్ణ కుటుంబ సభ్యులతో పర్వతగిరి మండలం రెడ్లవాడలో వివాహానికి వెళ్లి తిరిగి బయల్దేరాడు. అమ్మాపురం సమీపంలోని కల్వర్టు బ్రిడ్జి వద్ద కారు అదుపుతప్పి బోల్తా పడింది. అధిక వేగమే ప్రమాదానికి కారణమని స్థానికులు అంచనా వేస్తున్నారు. ప్రమాద సమయంలో కారులో ఐదుగురు ఉండగా స్వల్ప గాయాలతో బయటపడ్డారు.

చికిత్సపొందుతూ హోంగార్డు మృతి

అశోక్(ఫైల్)

ఇనుగుర్తి, మే 21: గడ్డిమందు తాగి హోంగార్డు మృతిచెందిన ఘటన బుధవారం సాయంత్రం మండలంలో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన సత్తూరి అశోక్(37) ఖమ్మంలో హోంగార్డుగా విధులు నిర్వర్తిస్తున్నాడు. ఈనెల 16 శుక్రవారం ఖమ్మంలో గడ్డి మందు తాగగా చికిత్సకోసం హైదరాబాద్‌లోని యశోద దవాఖానకు తరలించారు. చికిత్సపొందుతూ మృతిచెందాడు. మృతుడికి భార్య, కుమారుడు కూతురు ఉన్నారు.

‘ధరలు తగ్గించడంలో కేంద్రం విఫలం’

మరిపెడ, మే 21: నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించడంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విఫలమైందని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం పురపాలక సంఘంలో నిర్వహించిన 5వ మహాసభకు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో పదకొండేళ్లుగా పరిపాలన చేస్తున్న బీజేపీ ప్రభుత్వం నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించడంతోపాటు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో పూర్తిగా వైఫలమైందని తెలిపారు. సుధాకర్‌రెడ్డి ఆత్మ చైర్మన్‌గా నియమకం కాగా పలు కార్మిక సంఘాల నాయకులు సన్మానించారు. సీపీఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ, నెల్లుట్ల నారాయణ, పాక వెంకన్న, ఎం వెంకన్న, తిప్పర్తి సైదులు, పానుబోతు వెంకన్న, పానుబోతు రమేశ్, పాక నరేష్, రాసల్ల యుగంధర్, లింగయ్య, మధు, రేగ నరసయ్య, గంట వెంకన్న పాల్గొన్నారు.

తొర్రూరు పోలీస్ స్టేషన్ పునఃప్రారంభం

పునఃప్రారంభిస్తున్న ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్

తొర్రూరు, మే 21: మండల కేంద్రంలో అభివృద్ధి చేసిన పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్ బుధవారం పునఃప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పోలీసులు విధుల్లో పారదర్శకత, ప్రజలతో మానవీయ దృక్పథంతో ప్రవర్తించాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణ బాధ్యత పోలీసులది మాత్రమే కాదని, ఇది ప్రజల సహకారంతోనే సాధ్యమవుతుందని చెప్పారు. తొర్రూరు పోలీస్‌స్టేషన్‌ను ఆధునిక సదుపాయాలతో తీర్చిదిద్దినట్లు పేర్కొన్నారు. డీఎస్పీ కృష్ణకిషోర్, సీఐ గణేశ్, ఎస్సై ఉపేందర్ పాల్గొన్నారు.

మాల మహానాడు మండల నూతన కమిటీ ఎన్నిక

గోడిశాల సుధాకర్

దంతాలపల్లి, మే 21: జాతీయ మాల మహానాడు మండల నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈమేరకు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు చిట్టిమల్ల మహేశ్ తెలిపారు. అధ్యక్షుడిగా గోడిశాల సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా గోడిశాల కృష్ణను ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. నాయకులు ఉప్పలయ్య, స్వామిదాసు, ప్రవీణ్, రసూల్, రమేశ్, రామ్, హరీష్, వీరన్న పాల్గొన్నారు.

రైల్వే మజ్దూర్ యూనియన్ దీక్ష విరమణ

డోర్నకల్, మే 21: ఎన్నికల నిర్వహణ విషయంలో సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో డోర్నకల్ రైల్వే ఇన్‌స్టిట్యూట్ ఎదుట చేపట్టిన నిరసన దీక్ష రెండో రోజైన బుధవారం ఏడీఆర్ఎం ఆదేశాల మేరకు విరమించారు. ఈ సందర్భంగా యూనియన్ సికింద్రాబాద్ రథసారథి, డివిజన్ సెక్రటరీ రవీందర్ మాట్లాడుతూ నోటిఫికేషన్ ప్రకారం ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. వరంగల్ బ్రాంచ్ సెక్రటరీ యుగేందర్ యాదవ్, కాజీపేట టెక్నికల్ సెక్రటరీ సమ్మయ్య, కాజీపేట ఇంజినీర్ బ్రాంచ్ సెక్రటరీ రాజేందర్, డోర్నకల్ బ్రాంచ్ సెక్రటరీ అంజీ యాదవ్, జమ్మికుంట బ్రాంచ్ సెక్రటరీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట భద్రత

మహబూబాబాద్ రూరల్, మే 21 : ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు పటిష్టంగా నిర్వహించనున్నట్లు ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ తెలిపారు. గురువారం నుంచి ఈనెల 29 వరకు జరుగరిగే ఈ పరీక్షలకు జిల్లాలో 14 సెంటర్లు ఏర్పాటు చేయగా, 144 సెక్షన్ అమలులో ఉంటుందని పేర్కొన్నారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6.30 గంటల వరకు పూర్తి బందోబస్తు ఉంటుందని వివరించారు. సెంటర్ నుంచి 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా ఉండొద్దని తెలిపారు. ఈ సెంటర్ల సమీపంలో ర్యాలీలు, సభలు, డీజేలకు ఎలాంటి అనుమతి లేదన్నారు.

సమయపాలన పాటించని అధికారులు

ఎంపీడీఓ ఆఫీస్‌లో ఖాళీ కుర్చీలు

చిన్నగూడూరు, మే 21: మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు సమయపాలన పాటించడంలేదు. కార్యాలయంలో అధికారులు అందుబాటులో లేక ప్రజలు రోజుల తిరుగుతున్నారు. బుధవారం 11.15 గంటల వరకు కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ మినహా ఖాళీ కుర్చీలు దర్శనమిచ్చాయి. దీంతో వివిధ పనులపై వచ్చిన ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీడీఓను వివరణ కోరగా ఫీల్డ్ విజిట్‌పై మండలంలోని ఇతర గ్రామానికి వెళ్లినట్లు సమాధానం ఇచ్చారు.

టాటా మ్యాజిక్ ఢీకొని మూడు పశువులు మృతి


టాటా మ్యాజిక్ ఢీకొనడంతో మృతిచెందిన బర్రె

మరిపెడ, మే 21: టాటా మ్యాజిక్ వాహనం ఢీకొనడంతో మూడు పశువులు మృతిచెందిన ఘటన మండలంలోని పురుషోత్తమాయగూడెం స్టేజీ వద్ద బుధవారం తెల్లవారుజామున జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ధారావత్ తండాలో ధారావత్ ధర్మకు చెందిన బర్రె, ఒక బర్రె దూడ, ధారావత్ వెంకన్నకు చెందిన మరో బర్రె దూడను సూర్యపేట జిల్లా నూతనకల్ మండలం మిర్యాలకు చెందిన టాటా మ్యాజిక్ వాహనం మహబూబాబాద్ వెళ్తూ ఢీకొట్టింది. దీంతో మూడు పశువులు అక్కడిక్కడే మృతిచెందాయి. వాటి విలువ సుమారు రూ.లక్ష ఉంటుందని బాధితులు తెలిపారు.

‘బెస్ట్ అవైలబుల్ స్కీమ్’కు దరఖాస్తు చేసుకోవాలి

గార్ల, మే 21: బెస్ట్ అవైలబుల్ స్కీమ్ ద్వారా ఎస్సీ విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల్లో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలని గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్యా హరినాయక్ తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న యూటీఎఫ్ నాయకులు

సర్వే రెమ్యూనరేషన్ విడుదల చేయాలి

మహబూబాబాద్ రూరల్, మే 21 : సమగ్ర కుటుంబ, కులగణన సర్వే చేసిన రెమ్యూరేషన్‌ను విడుదల చేయాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సామ మల్లారెడ్డి డిమాండ్ చేశారు. రెమ్యూరేషన్ డబ్బులు విడుదల చేయాలని బుధవారం యూటీఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నవంబర్‌లో సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా టీచర్లతో సర్వే చేయించిందని, ఇంతవరకు రెమ్యూరేషన్ చెల్లించలేదని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి నిధులు విడుదల చేశామని చెప్పినా, ఇంతవరకు చేతికి రాకలేదని పేర్కొన్నారు. వెంటనే రెమ్యూనేషన్ అందించాలని డిమాండ్ చేశారు. మురళీకృష్ణ, షేక్ యాక